తెలుగు దినపత్రిక
# ప్రజాక్షేత్రం
PRAJAKSHETRAM

www.PrajaKshetramdaily.com మంగళవారం 04-03-2025 సంపుటి: 01 సంచిక: 258 పేజీలు: 06

# కేసీఆర్, కిషన్ రెడ్డి కుమ్మక్కు

ఆరోపణలు చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
కేంద్రం సహకరిస్తే తెలంగాణ నెంబర్ వన్ అవుతుంది
మూసీ ప్రక్షాళనకు మద్దతు ఇవ్వడం లేదు



**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి, కేసీఆర్‌తో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ మీద ప్రేమ ఉండొచ్చు.. కానీ అభివృద్ధి విషయంలో కాళ్ళు లాగే పని చేయొద్దని సూచించారు. పదేళ్లుగా ప్రధాని దగ్గరికి వెళ్ళి.. తెలంగాణ నిధులపై చర్చ చేశారా..? అని ప్రశ్నించారు. కేంద్రం తెలంగాణకి ఏం ఇచ్చింది అంటే.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పదవి ఇచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ నెంబర్ వన్ అవుతుందని అన్నారు. మరోవైపు.. మూసీ ప్రక్షాళనకి మద్దతు లేదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ట్రిపుల్ ఆర్ వద్దా..? స్కిల్ యూనివర్సిటీ వద్దా..? అని అన్నారు. కేసీఆర్ కులంకి చెందిన రామ్మోహన్ నాయుడిని.. తెలంగాణకి తీసుకు వచ్చి కేసీఆర్‌ను పొగిడే పని చేశారు కిషన్ రెడ్డి అని అన్నారు. ఎయిర్ పోర్టులు ఎవరిస్తారు.. సీఎం రేవంత్ మోడీని ఎన్ని సార్లు అడిగితే ఇచ్చారు ఎయిర్ట్ పోర్ట్ అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి.. మీరు తెలంగాణ బిడ్డ కాదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. పట్టించుకుని ముందుకు వెళ్ళాలి అనుకునే రేవంత్ రెడ్డిని అడ్డుకుంటున్నారు.. అభివృద్ధిని అడ్డుకుంటున్న కేసీఆర్, కిషన్ రెడ్డిలను ప్రజలు గమనిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# డైవర్షన్ పాలిటిక్స్ బంద్ చేయ్

సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హెచ్చరిక
ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనకు కారణం కేసీఆర్ అంటూ విష ప్రచారం చేస్తున్నారు
12 కిలోమీటర్లు సొరంగం బీఆర్ఎస్ సర్కారు తవ్వించింది

**తెలంగాణ బ్యూరో ,మార్చి 3 ప్రజాక్షేత్రం :**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదానికి కారణం కేసీఆర్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఎస్ఎల్బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా

మిగతా 2వ పేజీలో



## ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై పిల్..

టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ వ్యాజ్యం 02
పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్



## రంగనాయక్ సాగర్ నీటిని విడుదల చేస్తాం



కేటీఆర్ సూచనతో కదిలిన అధికారులు 02
రంగనాయక్ సాగర్ కాల్వను పరిశీలించిన ఆఫీసర్లు
నీటి ఫ్లో పెంచుతామని హామీ

## కాంగ్రెస్ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ 02

# ఓ మహాత్మా మన్నించు.. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్‌కు.. గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది







**హైదరాబాద్, మార్చి 3 ప్రజాక్షేత్రం ::** కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు (Harish Rao) విమర్శించారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని మండిపడ్డారు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డిది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు

మిగతా 2వ పేజీలో

## మహిళలకు ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదే



**హైదరాబాద్, మార్చి 3 ప్రజాక్షేత్రం ::** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని ఎమ్మెల్సీ కవిత (Kavitha) విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు. మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. జాగృతి మహిళా కార్యాకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా

మిగతా 2వ పేజీలో

## ఏసీబీకి పట్టుబడ్డ నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్

రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు 02




## యాదగిరిగుట్టలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం : తెలంగాణ బ్యూరో: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. 3వ రోజు సోమవారం స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శేష వాహన సేవలో తిరుమాఢ వీధుల్లో ఊరేగారు. సాయంత్రం నిత్యహోమం, చతు స్థానార్చనలు నిర్వహించారు. వైకుంఠంలో స్వామివారికి నిరంతరం సేవా కైంకర్యాలు చేసిన వ్యక్తి అనంతుడు.అతనే ఆది శేషు. అలాంటి ఆదిశేషుడిలో ప్రవాసుదేవుడిలా స్వామివారిని అలంకరించి ఆస్థానం చేశారు. వేదాలు, పురాణాలతో ప్రార్థించారు. భక్తజన బాంధవుడు లక్ష్మీనారసింహుడు ప్రీతిపాత్రమైన శేష వాహనుడిపై తిరు మాఢ వీధుల్లో ఊరేగారు. బ్రహ్మోత్సవ శుభరాత్రుల్లో యాదగిరిగుట్ట కొండపై జ్వాలాకృతిలో సర్పాకారంలో వెలసిన స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆదిశేష వాహనాన్ని భక్తులు కనులారా**



## తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల నోటిఫికేషన్ విడుదల




**మార్చి 3 ప్రజాక్షేత్రం :, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నిక కోసం నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్‌ల పదవీ కాలం ఈ నెల 29తో ముగియనుంది. ఈ ఐదుగురి స్థానంలో కొత్త వారిని ఎన్నుకునేందుకు ఇవాళ్టి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. 20 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గటంల వరకు పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది.

# ఓ మహాత్మా మన్నించు.. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్‌కు.. గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది

మొదటిపేజి తరువాయి

అనే సిద్ధామని ధ్వజమెత్తారు. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదేనని విమర్శించారు.

సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ముందు ఉన్న విగ్రహాన్ని చూసుకోవడం చేదకానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తామని బడాయి కొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుందన్నారు. నాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం.. నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధకరమని చెప్పారు. ఓ మహాత్మా మన్నించు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

'అక్టోబర్ 2, 2022 గాంధీ జయంతిని పురస్కరించుకొని నాడు సీఎంగా ఉన్న కేసీఆర్ గారు గాంధీ ఆసుపత్రి ముందు ఆవిష్కరించిన గాంధీ గారి కాంస్య విగ్రహం ఇది. కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా, తుడిచేస్తా అనే కురచ బుద్ధితో ఉన్న సిఎం రేవంత్ రెడ్డికి జాతిపిత గాంధీజీ కూడా టార్గెట్ అయినట్టున్నారు. గాంధీ పేరు చెప్పి రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవడమే తప్ప, ఆయన పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదు. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనేది గాంధీ గారి సిద్ధాంతం అయితే, రేవంత్ రెడ్డిది చెడు విను, చెడు చూడు, చెడు మాట్లాడు అనే సిద్ధాంతం. అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేయడానికి ఆయన అనుసరిస్తున్న మూల సూత్రం ఇదే.

గాంధీ ఆశయాలే పట్టని కాంగ్రెస్ పార్టీకి, గాంధీ విగ్రహం ఎలా కనిపిస్తుంది. ఉన్న గాంధీ విగ్రహాన్ని చూసుకోవడం చేత కాదు, కానీ బాపు ఘాట్ పునరుద్ధరిస్తమని బడాయి కొడుతున్నడు. ఆనాడు ఎంతో ఆడంబరంగా ఆవిష్కరించుకున్న గాంధీ విగ్రహం,



నేడు నిర్వహణ లేక ఈ స్థితిలో ఉండటం బాధాకరం. ఓ మహాత్మా మన్నించు!' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# డైవర్షన్ పాలిటిక్స్ బంద్ చేయ్

మొదటిపేజి తరువాయి

చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు.

మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 20052014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.



# మహిళలకు ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదే

మొదటిపేజి తరువాయి

పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు.

సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు.

రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చిన విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..


వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# ఏసీబీకి పట్టుబడ్డ నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్

**రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

నిజామాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంపై సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి వద్దనుంచి లంచం తీసుకున్న సబ్ రిజిస్ట్రార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై సోమవారం ఉదయం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజును సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.




# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై పిల్..

టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ వ్యాజ్యం

పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్







**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ పిల్ దాఖలు చేశారు. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ ఈ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని పిటిషనర్ పేర్కొన్నారు. కాగా.. కేసులో ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ పాల్గొన్నాయని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ వెల్లడించారు. సహాయక చర్యలు ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో.. ఏజీ వివరాలను హైకోర్టు నమోదు చేసింది. ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణను ముగించింది.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పని సమయంలో సంభవించిన ఘోర ప్రమాదం ఇంకా అందరినీ కలిచివేస్తోంది. ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. నీటి ముంపు, టన్నెల్ కూలిన కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అప్పటి నుంచి ఈ ఘటనకు సంబంధించిన రక్షణ చర్యలు విరామం లేకుండా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ (NDRF), SDRF, రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు శ్రమిస్తున్నాయి. కాగా.. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ టన్నెల్లో ప్రమాదం జరిగిన ఏడు రోజుల తర్వాత కార్మికుల మృతదేహాలను రెస్క్యూ టీం గుర్తించింది. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన ఐదు మృతదేహాలను గుర్తించారు. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం రెస్క్యూ టీం గాలిస్తున్నారు.

# నార్సింగిలో మరో హిట్ అండ్ రన్ కేసు..

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

హైదరాబాద్ నగరంలో మరో హిట్ అండ్ రన్ ఘటన చోటు చేసుకుంది. నార్సింగి పరిధిలో హిట్ అండ్ రన్ కేసు ఇది రెండోది. శనివారం ఒక ఘటన జరగగా.. మరో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. నడుచుకుంటూ వెళుతున్న యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో.. స్పాట్‌లోనే యువకుడు కొవూరి శ్రీనివాస్ ప్రాణాలు విడిచాడు. ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ప్రమాద దృశ్యాలు సీసీ టీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. టాటా హారియర్ కారు ఢీ కొట్టి కారు యజమాని ఆపకుండా వెళ్లిపోయాడు. ఈ ఘటన గురించి తెలుసుకున్న నార్సింగి పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. హిట్ అండ్ రన్ కేసులు నిత్యం వందలాది జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ.. ఈ ప్రమాదాలు ఆగడం లేదు.




# కాంగ్రెస్ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు

- **మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**
- **ధర్మపురి నియోజకవర్గంలో పంటల పరిశీలన**

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.



# ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మార్చి 3 ప్రజాక్షేత్రం :, తెలంగాణ బ్యూరో:**

ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్తల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చొరవతో సింగరేణి వ్యాపార విస్తరణలో ముందడుగు..

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

తెలంగాణ ప్రభుత్వ చొరవతో సింగరేణి వ్యాపార విస్తరణలో మరో ముందడుగు పడనుంది. నేడు రాజస్థాన్ విద్యుత్ శాఖతో 3100 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టులపై సింగరేణి చరిత్రాత్మక ఒప్పందం జరగనుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఎంఓయు చేసుకోనున్నారు. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్ రాజస్థాన్ చేరుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం రాజస్థాన్‌లో ఎంఓయు జరగనుంది.

రాజస్థాన్ విద్యుత్ శాఖ అనుబంధ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. జాయింట్ వెంచర్ కంపెనీతో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్, రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ క్రమంలో.. సింగరేణి ఆర్థిక పరిపుష్టికి అతి పెద్ద అవకాశం లభించనుంది. మొత్తం వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26 శాతం రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ కు వాటా ఇవ్వనుంది. తొలిసారిగా ఇతర రాష్ట్రాల్లో అతి పెద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు లభించింది.



# రంగనాయక్ సాగర్ నీటిని విడుదల చేస్తాం

**కేటీఆర్ సూచనతో కదిలిన అధికారులు**

**రంగనాయక్ సాగర్ కాల్వను పరిశీలించిన ఆఫీసర్లు**

**నీటి ఫ్లో పెంచుతామని హామీ**

**తెలంగాణ బ్యూరో, మార్చి 3 ప్రజాక్షేత్రం :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్‌లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు.



రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెల్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్‌లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.



## మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేయాలి

- మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి రెడ్డి

**సూర్యాపేట, మార్చి 03(ప్రజాక్షేత్రం):**

ఈ నెల 10న హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుంచి గన్‌పార్క్‌లోని అమరవీలు స్థూపం వరకు పదివేల మంది తెలంగాణ ఉద్యమకారులతో జరిగే గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవిరెడ్డి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో సోమవారం మిలియన్ మార్చ్ డేకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యూసుఫ్ షరీఫ్, ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి శెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శి భారీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత భోజనం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అన్నం, ఆకు కూర పప్పు, రోటిపచ్చడి,
- 2 కూరలు, సాంబార్/రసం, పెరుగుతో మంచి భోజనం
- ఒక్కొక్క భోజనానికి క్యాంటీన్ కు 80 రూపాయలు చెల్లిస్తాం



**ఖమ్మం, మార్చి 03(ప్రజాక్షేత్రం):**

జిల్లా కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు ఉచిత భోజన సదుపాయాన్ని మార్చి 5 నుంచి కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం , వివిధ పనుల కోసం సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్ కు వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని పని దినాలలో వారికి కలెక్టరేట్ క్యాంటీన్ నందు మధ్యాహ్న ఉచిత భోజన వసతి కల్పించాలని నిర్ణయించామని అన్నారు.

కలెక్టరేట్ నందు ఉన్న వివిధ కార్యాలయాలకు కూపన్లు పంపడం జరుగుతుందని, 40 శాతం వైకల్యం గల దివ్యాంగులకు వీటిని జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జారీ చేసిన కూపన్, దివ్యాంగుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసుకుంటామని, నెలకు ఒకసారి క్యాంటీన్ నిర్వాహకులకు బిల్లులు చెల్లిస్తామన్నారు.కలెక్టరేట్ కు వివిధ పనులపై వచ్చే దివ్యాంగులకు చక్రాల కుర్చీ సదుపాయం కల్పించేందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు ఇద్దరు సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో సూచించారు.

## ఏయూ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన గంట్ల



**అప్పన్న క్షేత్ర మహోత్యము పుస్తకం బహూకరణ**

**ఆంధ్ర యూనివర్సిటీ,మార్చి 03(ప్రజాక్షేత్రం):** ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య,ప్రొఫెసర్ జిపి రాజశేఖర్ ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సోమవారం తన చాంబర్ లో మర్యాదపూర్వక కలిసారు.ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం కు చెందిన పవిత్రంతోపాటు,క్షేత్ర మహత్యం పుస్తకాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయం వి సి రాజశేఖర్ హయాంలో మరింతగా పురోగాభివృద్ధి సాధిస్తుందని గంట్ల శ్రీనుబాబు ఆకాంక్ష వ్యక్తము చేసారు.ఆచార్య రాజశేఖర్ గణిత మేధావి గా,యంగ్ సైంటిస్ట్ గా ప్రపంచ వ్యాప్తముగా గుర్తింపు పొందారన్నారు.అటువంటి మేధావి సింహాచలం నుంచి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం తమకు ఏంతో గర్వంగా ఉందన్నారు.

## ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ కార్యవర్గం ఎన్నిక

**విశాఖపట్నం, మార్చి 3 (ప్రజాక్షేత్రం):**


జాతీయస్థాయి పార్టీలతో పోటీగా నిలబడిన మహారాష్ట్రకు చెందిన శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ) దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటేందుకు కార్యవర్గాలను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ చీఫ్ (ఉపాధ్యక్షుడు) గా విశాఖపట్నం కి చెందిన సూరే మహేష్ బాబుని నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ దాకరే ఉత్తర్వులు జారీ చేశారు. స్వర్గీయ బాల్ దాకరే ఆశయాలకు అనుగుణంగా నడిపిస్తున్న శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే పార్టీ) అధ్యక్షులు బాల్ దాకరే నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శివసేన పార్టీ(ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే) అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించినందుకు పార్టీ అధినేతలకు ఓ ప్రకటనలో శివసేన (ఉద్ధవ్ బాల సాహెబ్ దాకరే) పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ బాబు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా వెల్లడించారు.




# సర్వేల్ శ్రీశ్రీశ్రీ వటావృక్ష శ్రీ లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు

**ఆలయ చైర్మన్ బాలగోని వెంకటేష్ గౌడ్ - అరుణ**

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 03(ప్రజాక్షేత్రం):**



సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ వటావృక్ష స్వయంభు సాలగ్రామ స్వరూప శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కళ్యాణం మహోత్సవ బ్రహ్మోత్సవాలు జాతర బుధవారం రోజున తేది: 12.03.2025 ఉదయం 10;00 గంటలకు స్వామివారికి పంచామృతం, అభిషేకం రాత్రి 8;45 ని. లకు స్వామివారి కళ్యాణం మహోత్సవం గురువారం రోజున 13.03.2025 స్వామి వారి ఊరేగింపు తనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సాలగ్రామ స్వరూప దేవాలయ కమిటీ చైర్మన్ బాలగోని వెంకటేష్ గౌడ్ అరుణ దంపతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పగిళ్ల యాదయ్య,ప్రధాన కార్యదర్శి సిద్ధగోని ఈశ్వర్ గౌడ్,సలహాదారులు భాస్కర్ నర్సింహ్మా గౌడ్,వీరమల్ల నాగేష్ గౌడ్,వోలోజు హనుమంత చారి,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, శ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ ఆలయ చైర్మన్లు ఎల్లంకి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయ ఆలయ చైర్మన్ వర్ధం రవి యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబీర్, వెనుముల జగన్ రెడ్డి, శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయం మాజీ చైర్మన్ వర్ధం నాగార్జున, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు పద్మ స్వామి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెనుముల శంకర్ రెడ్డి, చిలక రాజు రాజు, గుండె రాజేష్, బాలగోని యాదయ్య, బోయ నర్సింహ్మా, గుత్తా సీతా రాంరెడ్డి, రాచకొండ యాదగిరి చారి, గుండె మల్లేష్, బాలగోని క్రాంతి, సికిలమెట్ల రాజు, బొల్లమల్ల సత్యనారాయణ, పగిళ్ల కృష్ణ, చిలువేరు శివ, పగిళ్ల కిష్టయ్య, ఆలయ కమిటీ, వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ కు సమిద సంస్థ ఆత్మీయ అభినందన సత్కారం



**విశాఖపట్నం,మార్చి 03(ప్రజాక్షేత్రం):**

నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమ సుందర రావును సమిద స్వచ్ఛంద సేవా సంస్థ(సంఘ మిత్ర డెవలప్మెంట్ అసోసియేషన్) సత్కరించింది అనకాపల్లి జిల్లా నర్సింగపల్లిలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ దొడ్డి వీరభద్రరావు ఆధ్వర్యంలో హేమ సుందర్ కు పుష్పగుచ్చం అందించి పూల మాల దుస్సాలువాతో సత్క రించారు.ఈ సందర్భంగా దొడ్డి వీరభద్రరావు మాట్లాడుతూ హేమ సుందర్ జర్నలిస్ట్ గా గత 30 ఏళ్లు గా సమాజాభివృద్ధి కోసం నిస్వార్థ సేవలు అందిస్తూ ఎన్నో అవార్డు లతో పాటు గౌరవ డాక్టరేట్ అందు కున్నారని కొనియాడారు ఆయన ను ఆహ్వానించి తమ సంస్థ కార్యాలయంలోసత్క రించుకోవడం ఎంతోఆనందంగా ఉందన్నారు. విశాఖపట్నం,మార్చి 03(ప్రజాక్షేత్రం):నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమ సుందర రావును సమిద స్వచ్ఛంద సేవా సంస్థ(సంఘ మిత్ర డెవలప్మెంట్ అసోసియేషన్) సత్కరించింది అనకాపల్లి జిల్లా నర్సింగపల్లిలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ దొడ్డి వీరభద్రరావు ఆధ్వర్యంలో హేమ సుందర్ కు పుష్పగుచ్చం అందించి పూల మాల దుస్సాలువాతో సత్క రించారు.ఈ సందర్భంగా దొడ్డి వీరభద్రరావు మాట్లాడుతూ హేమ సుందర్ జర్నలిస్ట్ గా గత 30 ఏళ్లు గా సమాజాభివృద్ధి కోసం నిస్వార్థ సేవలు అందిస్తూ ఎన్నో అవార్డు లతో పాటు గౌరవ డాక్టరేట్ అందు కున్నారని కొనియాడారు ఆయన ను ఆహ్వానించి తమ సంస్థ కార్యా లయంలో సత్క రించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ మండల కో ఆర్డినేటర్లు కర్రి.నాగేశ్వరరావు, ఎం.రమణ,కే.సతీష్ కుమార్, ఎం.అశ్వని,కే.లక్ష్మి,వి.పద్మ పాల్గొని హేమసుందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కో ఆర్డినేటర్లు కర్రి.నాగేశ్వరరావు, ఎం.రమణ,కే.సతీష్ కుమార్, ఎం.అశ్వని,కే.లక్ష్మి,వి.పద్మ పాల్గొని హేమసుందర్ ను అభినందించారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం.



### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు. ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు యువకులు.

**పెద్దేముల్ మార్చి 4(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామంలో వెలసిన 11వ శతాబ్దపు చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అందుకు అవసరమైన గ్రానైట్, టైల్స్, గర్భగుడికి వాటికోసం రూ.1.50 లక్షల భారీ విరాళాన్ని అందిస్తానని తాండూరు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రొంపల్లి సంతోష్ కుమార్ ముందుకు వచ్చారు. తప్పకుండా నా వంతు సహాయంగా ఆలయ పునర్ నిర్మాణానికి నా తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు.ఆలయ నిర్మాణానికి అడిగిన వెంటనే కాదు అనకుండా ఇస్తాను అని ముందుకు వచ్చిన రొంపల్లి సంతోష్ కుమార్ కు గ్రామ పెద్దలు యువకులు మనసారా ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో భారీ విరాళాన్ని అందించిన సంతోష్ కుమార్ ను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించి ఎల్లప్పుడూ ఘాజీపూర్ గ్రామ ప్రజలు తమకు అండగా ఉంటూ కృతజ్ఞత కలిగి ఉంటాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి, డిఎల్డిఏ మాజీ చైర్మన్ లాల్ రెడ్డి, సాయిలు గౌడ్, మహిపాల్ రెడ్డి, తడకల శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, అవుసుల రవి, వడ్ల వీరేందర్ చారి, నాగార్జున రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బిచన్న సంగమేశ్వర్, రవి తదిరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ కోటాలో ఉత్తరాంధ్ర ముస్లిం నేత, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ కేటాయించాలని మొహమ్మదీయ యూత్ కమిటీ డిమాండ్.

**విశాఖపట్నం,మార్చి 03 (ప్రజాక్షేత్రం):**

చిన్నవాల్తేర్ మొహమ్మదీయ మసీద్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు.మొహమ్మదీయ మసీద్ జమాత్ సభ్యులు మాట్లాడుతూ విశాఖ జిల్లా జనాభా ముస్లింలు అధికంగా ఉన్నారని,ఆ మేరకు చట్టసభల్లో సరైన ప్రతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొహమ్మదీయ మసీద్ జమాత్ మరియు యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం చర్యల తీసుకుంటాం:డి.ఎస్పి శ్రీ వై. మొగిలయ్య.



**గద్వాల,మార్చి 03(ప్రజాక్షేత్రం):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు డి .ఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన డి .ఎస్పి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ అస్తి పంపకాల తగాదాలు,సైబర్ మోసాలు, వేధింపులు,ఇతర అంశాల పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొనీ వెంటనే రిపోర్ట్ పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గద్వాల్,ఆలంపూర్,శాంతి నగర్ సీఐ లు టీ. శ్రీను,రవి బాబు,టాటా బాబు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ,మార్చి 03(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో,మిత్రునితో చదువుకున్న చిన్ననాటి మిత్రులు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 43 వేల రూపాయలు ఆర్థిక సాయం సోమవారం రోజున అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలకమర్రి నరసింహ చారి,అంబాల రమేష్,సుక్క ముత్యాలు,చాడ కృష్ణ,మర్రి అశోక్,కసిరిబోయిన సత్యనారాయణ,పైల సురేష్ పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,మార్చి 03(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని,సంగెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి పాలై, చికిత్స పొందిన బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం,స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తాడూరి బాలమ్మకు 9000 రూపాయలు మరియు పన్నాల ఉమారానికి 26 వేల రూపాయలు చెక్కులను సోమవారం రోజున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ గౌడ్,జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి,వలిగొండ సింగల్ విండో డైరెక్టర్ ఉండాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నార్సింగిలో రోడ్డు ప్రమాదం

**రాజేంద్రనగర్ ,మార్చి 03(ప్రజాక్షేత్రం):** నడుచుకుంటూ వెళుతున్న యువకుడ్ని ఓ వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి లో సోమవారం నడుచుకుంటూ వెళుతున్న యువకుడిని ఢీ కొట్టడంతో అక్కడి అక్కడే మృతి చెందాడు. సదరు యువకుడి పేరు కోహూరు శ్రీనివాస్. పొట్ట చేత పట్టుకొని తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ లో స్థిరపడ్డ శ్రీనివాస్ తన పని ముగించకుని రాత్రి ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సీసీ టివి కెమరాలో రికార్డ్ అయిన ప్రమాద దృశ్యాలు, టాటా హారీయర్ కారు ఢీ కొట్టి కారు యజమాని ఆపకుండా వెళ్లిపోయారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు

# పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

పలుమార్లు ఏఈ దృష్టికి తీసుకెళ్లినా స్పందించని వైనం. పొలం పనులు చేయాలంటే అడ్డు పడుతున్న తీగలు. చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు. ఏ మరపాటు వహించిన తీవ్ర ప్రాణనష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా రైతు



**రెండు వారాలైన స్పందించని విద్యుత్ అధికారులు... రైతు శ్రీకర్.**

తమ పొలంలో విద్యుత్ తీగలు పూర్తిగా తలకు తాకే ఎత్తులో ఉన్నాయి. విద్యుత్ తీగలను పైకి కట్టండి అని రెండు వారాల నుండి సబ్‌స్టేషన్ చుట్టూ పలుమార్లు తిరిగి విద్యుత్ అధికారులకు చెప్పాము. అనేక సార్లు వినతి పత్రం కూడా అందజేశాము. అయినా కూడా రేపు చేస్తాం, తర్వాత చేస్తామని కాలాన్ని వెలదీస్తున్నారు.ఏమరపాటు వాయించిన తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. ఏదైనా జరిగితే అది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కిందకే వస్తుంది. ఇప్పటికైనా విద్యుత్ తీగలను పైకి కట్టి తమ ప్రాణాలను కాపాడాలంటూ రైతు శ్రీకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



**పెద్దేముల్ మార్చి 4(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం, రైతులు, రైతు కూలీలకు ప్రాణాంతకంగా మారింది. కరెంట్ తీగలు పొలాల్లో వేలాడుతుండడంతో పొలం పనులు చేయాలంటేనే రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో నీటి చెమ్మ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వివరాలు పెద్దేముల్ మండల కేంద్రంలోని కందనెల్లి లైన్ కింద ఉన్న దర్మిడి రాజు అనే దళిత సామాజిక వర్గానికి చెందిన రైతు పొలంలో.. విద్యుత్ తీగలు చేతికందే విధంగా వేలాడుతున్నాయి. ఏమరపాటు వాయించిన తీవ్ర ప్రాణ నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. రైతు పొలం పనులు చేసుకోవాలన్న, తలకు తగిలే ప్రమాదం పొంచి ఉంది. అనుకోకుండా చేతులు పైకి ఎత్తితే చేతికి అందిస్తాయిలో వేలాడుతున్నాయి. పొలంలో ట్రాక్టర్ నడపాలంటే బిక్కుబిక్కుమంటున్నారు.అవి ఎక్కడ తగిలి ప్రమాదం సంభవిస్తుందోనని రైతు భయాందోళన చెందుతున్నాడు. కూలీల సైతం పంట పొలంలోకి వచ్చేందుకు నిరాకరిస్తున్నారని వాపోయారు.

## నా కొడుకు చావుకు కారణం ఏమిటో తెలియపరచండి..!

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు పవార్ చాందిబాయి.**

**పెద్దేముల్ మార్చి 03(ప్రజాక్షేత్రం):**



తన కొడుకు చావుకు కారణం ఏమై ఉంటుందో తెలియపరచండి అంటూ, బాధితురాలు పవార్ చాందిబాయి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దేముల్ మండల పరిధిలోని బాయిమీది తాండకు చెందిన పవార్ చాందిబాయి, కులం ఎస్టి (లంబాడా) అనే నాకు ముగ్గురు సంతానం కలరు. అందులో ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు పవార్ జై సింగ్ (22), వృత్తి వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబం. పవర్ జై సింగ్ కు పాషాపూర్ తాండకు చెందిన అనిత అనే అమ్మాయితో వివాహం జరిపించాము. అయితే గత నెల 27వ తారీకు నాడు, పాషాపూర్ తాండలో గుడి పూజ ఉన్నందున నా కోడలు అనిత తన తల్లి గారి సొంత ఊరు పాషాపూర్ తాండకు వెళ్ళింది. మూడు రోజుల తర్వాత అనగా ఈనెల రెండవ తారీకు ఆదివారం సాయంత్రం అంజాద ఏడుగంటల ప్రాంతంలో నా కుమారుడు జై సింగ్ తన దగ్గర ఉన్న బైకు (టిఎస్ 34 ఎ4687) మీదా తన భార్య అనితను తన సొంత ఇంటికి తీసుకురావడానికై పాషపూర్ తాండ వెళుతుండగా, ఆడిక్చర్ల దాటిన తర్వాత మార్గమధ్యలో ఆడిక్చర్ల పాషాపూర్ మధ్య పవార్ జై సింగ్ వెళ్తున్నా వాహనానికి, ఎదురుగా ఏదో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం వలన లేదా తనంతట తానే అతివేగంతో, అజాగ్రత్తగా బైక్ నడిపి జారి కింద పడి చనిపోయాడా అనే విషయాన్ని తమ గ్రామం బాయిమీది తాండ గ్రామస్తుల ద్వారా తెలుసుకొని వెంటనే ఘటన స్థలానికి చేరుకొని నా కుమారుడుని చూడగా, అతని తలకు బలమైన గాయం, చెవి నుండి రక్తం కారి శరీర భాగాల పైన తీవ్ర గాయాలై చనిపోయి నేలపై పడి ఉన్నాడు. నా కొడుకు మరణానికి గల కారణాలను తెలపండి అని సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాను. ఈ సందర్భంగా బాధితురాలు చాంది భాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

## ఘనంగా జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ బర్త్ డే వేడుక



**శేరిలింగంపల్లి మార్చి 03(ప్రజాక్షేత్రం):** టీయూడబ్ల్యూజే ఐజేయు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ,సీనియర్ జర్నలిస్ట్ ప్రణయ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీం పాషాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఒకరికి ఒకరు కనిపించుకుని ప్రణయ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాధవరెడ్డి, ధూపం ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యాసిన్, కార్యదర్శి సాద నరేష్, కార్యవర్గ సభ్యులు శంకర్, మహేందర్, జర్నలిస్టులు భూమేష్, విజయ్ ప్రవీణ్ నరసింహసాగర్, ప్రవీణ్ కుమార్, శశికాంత్, షఫీ, షకీల్, బసవరాజ్, ప్రభాకర్ రెడ్డి, సాల్వడర్, సీనియర్ జర్నలిస్టు నగేష్,

## బండారు నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**వలిగొండ మార్చి 3 ప్రజాక్షేత్రం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ,సమితి గౌరవ అధ్యక్షులు బండారు నరసింహారెడ్డి 64 వ పుట్టినరోజు నిర్వహించిన ,మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి ,ఆరూరు తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు ,మరియు యాదవ సంఘం అధ్యక్షులు కసిరిబోయిన లింగయ్య ,సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, ఆరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ, ఎంపీపీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలెపాక చెమ్మయ్య, ఆధ్వర్యంలో జన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,

## అంగరంగ వైభవంగా మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**మొయినాబాద్ మార్చి03(ప్రజాక్షేత్రం):** శ్రీ మైసమ్మ తల్లి అమ్మవారి నామస్మరణతో మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామం మారుమోగింది. మూడు రోజులుగా మైసమ్మ తల్లి ప్రతిష్టాపన పూజలు జరిగాయి. సోమవారం చివరిరోజున అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొట్టం నర్సింహ రెడ్డి, దారెడ్డి కృష్ణ రెడ్డి, అనిమోని కృష్ణ, దారెడ్డి నర్సింహ రెడ్డి, దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కావాలి ప్రవీణ్,ఆవుసుల రాములు, పల్లె శేఖర్, నడిమింటి నర్సింహా రెడ్డి, గోటికే అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ తీవ్ర గాయాలు

**దమ్మపేట మార్చ్03(ప్రజాక్షేత్రం):**



భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం లో ఘర్షణ వాతావరణం నెలకొంది. భూమి తగద విషయంలో ఇరువురి వర్గాలు కత్తులతో,కర్రలతో దాడి చేసిన ఘటన జరిగింది.వారిలో ఐదుగురికి గాయాలు అవ్వడం, వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు

## ఎండలు రాకముందే నీటి కష్టాలు

**దమ్మపేట మార్చి 03(ప్రజాక్షేత్రం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం బాలరాజు గూడెం గ్రామంలో ఎండలు రాకముందే నీటి కష్టాలు మొదలయ్యాయి పంచాయతీకి సంబంధించిన మోటర్ పదేపదే పాడవుతున్న స్థానికంగా ఉన్న కార్యదర్శి గాని సంబంధిత ప్రజాప్రతినిధులు గాని పట్టించుకునే దాఖలాలు లేకపోయారు ప్రతిరోజు నిత్యం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గ్రామస్తులు ప్రతి కార్యానికి నీరు అవసరమని తెలిసిన ఆ నీళ్లు లేకపోతే ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాని దినస్థితిలో ఉండిపోతున్నారు. చరవాణిలో కార్యదర్శులు వివరణ కోరగా మరమ్మతులు చేపిస్తున్నప్పటికీ మోటర్ కాలిపోవడం జరుగుతుంది తాత్కాలిక సమస్యని మేము చేసేదేమీ లేదని తెలిపారు

## రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం...

### చౌడపూర్, మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య..

**చౌడాపూర్, మార్చి 03(ప్రజాక్షేత్రం):**

ఎన్నికల హామీలు భాగంగా కాంగ్రెస్ పార్టీ తము అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుత పదిహేను నెలలు గడిచిన రైతుల కన్నీళ్లు తాగడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు అడుగుతున్న ప్రశ్నలకు తట్టుకోలేక రైతు రుణమాఫీ పూర్తిస్థాయి చేయాలని అన్ని శాఖలు ఆధీనంలో పెట్టుకొని మంత్రులను తూతూ మంత్రంగా చెప్పుకోవడం ఆశపదంగా ఉందన్నారు. ఇప్పటికై



నా ప్రభుత్వం ప్రజల ఇచ్చిన హామీలను నెరవేరాలని డిమాండ్ చేస్తున్నారు.

## శంకర్ పల్లి గ్రంథాలయ రూపురేఖలు మారుస్తా : చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**శంకర్ పల్లి మార్చి 03(ప్రజాక్షేత్రం):** గ్రంథాలయ రూపురేఖలు మారుస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. సోమవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని లైబ్రరీని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. లైబ్రరీలోని పుస్తకాలను వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని భవన నిర్మాణం డెవలప్మెంట్ కొరకు పరిశీలించామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాయకులు గోపాల్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, సొసైటీ డైరెక్టర్ రాజ శేఖర్ రెడ్డి, శేఖర్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శంకర్ పల్లి మార్చి 03(ప్రజాక్షేత్రం):**

22సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దోబీపేట్ (మహాలింగాపురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200203 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి, ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై ఆదివారం శంకర్ పల్లి లో గల వైభవం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 22 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## ఉచిత బస్ ప్రయాణం తో ఉపాధి లేక గల్ఫ్ వెళ్లిన ఆటో డ్రైవర్ మృతి



**నిజామాబాద్ మార్చి 03(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన చలిగంటి మోహన్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పెట్టడం తో ఆటో డ్రైవర్ ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందిలతో పాటు అప్పులు అధికంగా కావడంతో ప్రైవేట్ ఫైనాన్స్ వాళ్ళకు నెలవారీ కిస్తూ చెల్లించడం ఇబ్బందిగా మారడంతో మోహన్ గత ఐదు నెలల క్రితం దుబాయ్ వెళ్లి అక్కడ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్న క్రమంలో ఫిబ్రవరి 23 న కారు ప్రమాదం లో మరణించడం జరిగిందని ఆటో డ్రైవర్స్ యూనియన్ గుత్ప నాయకులు గుమ్మల నరేంద్ర తెలిపారు. మృతిదేహం సోమవారం స్వగృహం చేరుకుంది. మృతదేహం గ్రామానికి రావడంతో కుటుంబ సభ్యులతో పాటు ఊరు ఊరు కన్నీరు మున్నీరుగా నిలపించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని మోహన్ కుటుంబం రోడ్డున పడిందని ఆ కుటుంబాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ ఆదుకోవాలని వారు కోరారు.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**వికారాబాద్ , మార్చి 3 ప్రజాక్షేత్రం:**

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు అస్తవ్యస్తంగా మారాయి. భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినులను మానసికంగా వేధిస్తున్నారు. వారి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యే శరణ్యం అనుకుంటున్నారు కొందరు విద్యార్థినులు. ఆదివారం పదోతరగతి చదువుతున్న విద్యార్థిని ఒకరు స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకిన ఘటన జిల్లా అంతటా సంచలనం సృష్టిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గత నెల 23వ తేదీన పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో తోటి విద్యార్థినితో కలిసి ఒకే ప్లేట్లో సదరు విద్యార్థిని భోజనం చేయడాన్ని చూసిన వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి తబితను అందరి ముందు పద్ధతులు మార్చుకోవాలని, ఇలాగే ఉంటే పైచదువులు చదవలేవని మందలించారు. అంతేకాకుండా తబిత స్నేహితులను సైతం మీరు తబితతో స్నేహం చేస్తే చెడిపోతారని హెచ్చరించారు.. వారు అదే విషయాన్ని బాధిత విద్యార్థినితో చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత




విద్యార్థిని తీవ్ర మనస్థాపానికి గురైంది. మనోవ్యధను తట్టుకోలేక డార్మెంటల్‌లోని మొదటి అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో బాధితురాలికి తీవ్ర గాయాలు అవడంతో పాఠశాల సిబ్బంది ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేయించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ సమాచారాన్ని అంతా పాఠశాల సిబ్బంది గోప్యంగా ఉంచారు ఇన్ని రోజులు విద్యార్థికి చికిత్స చేయించిన తల్లిదండ్రులు సోమవారం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయురాలు స్రవంతిని ప్రశ్నించారు. అయినప్పటికీ మీ పాపదే తప్పు ఉందని అనడంతో విద్యార్థి సంఘాలను ఆశ్రయించి పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎవ్వరు పాఠశాలను సందర్శించకపోవడం గమనార్హం. చివరగా రాజకీయ నాయకులే జోక్యం చేసుకుని బాధితురాలి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను కూర్చోబెట్టి మాట్లాడారు. విద్యార్థినితో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో సైతం మాట్లాడిన స్పీకర్ ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని చెప్పారు.

## బొగ్గు లారీలపై పోలీసుల ఫోకస్



**మంచిర్యాల , మార్చి 3 ప్రజాక్షేత్రం:**

గత నెల 28న మంచిర్యాల జిల్లా మందమర్రి లో "బొగ్గు లారీలతో భయం భయం" అనే శీర్షికతో ఇదే నిజం పేపర్‌లో వచ్చిన వార్త కథనం పై పోలీసులు స్పందించారు. తాజాగా మందమర్రి యాపల్‌లోని టోల్ గేట్ సమీపంలో అదనపు ఎస్ఐ నూనే శ్రీనావిస్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. లారీలలో అదనంగా బొగ్గు నింపకుండా నిబంధనల ప్రకారమే బొగ్గు నింపాలని, బొగ్గు బయటకు రాకుండా లారీపై కవర్‌తో పటిష్టంగా కట్టాలని లారీ డ్రైవర్లకు సూచించారు. అధికలోడుతో బొగ్గు లారీలు ప్రయాణిస్తే వెనుక వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ద్విచక్ర వాహనదారులపై బొగ్గు పడడంతో ప్రమాదం జరుగుతుందని వారికి సూచించారు. లారీ డ్రైవర్లు క్లీనర్లు యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మాజీద్ ఖాన్, కానిస్టేబుల్ రాజేందర్, చిరంజీవి శ్రావణ్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు



పోలీస్ కమిషనర్ అనురాధ

**తోగుట , మార్చి 3 ప్రజాక్షేత్రం :** సిద్దిపేట ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసు కమిషనర్ బీ అనురాధ ప్రకటించారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జిల్లాలోని 43 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ లో నుంచి పరీక్ష పత్రాలు పరీక్ష కేంద్రానికి వెళ్లే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

## ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్



### 46,62,000 రూపాయలు రికవరీ.

### జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి.

**వికారాబాద్, మార్చి 3 ప్రజాక్షేత్రం :** వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా జరిమానా రూపంలో రూ.46,62,375 ఒక్క నెలలోనే వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్‌లైన్‌లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన చెప్పారు. ట్యాక్స్ చెల్లించని వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పొందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



**నల్లబెల్లి , మార్చి 3 ప్రజాక్షేత్రం:** జిల్లాలోని సర్పంచ్‌లు అనేక అభివృద్ధి పనులను సొంత ఖర్చులతో చేయించారని, వారికి ఇప్పటికీ బిల్లులు అందలేదని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా తమకు రావాల్సిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సర్పంచ్‌లు కోరారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ సత్య శారదకు సర్పంచ్‌లు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం , ఉపాధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ లావుడియా తిరుపతి , తాజా మాజీ సర్పంచ్ తంగెళ్ళ రవీందర్ , తాజా మాజీ సర్పంచ్ గూబ తిరుపతమ్మ రాజు, మరియు నల్లబెల్లి మండల సర్పంచులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో మట్టి దందా హవా

**పెద్దపల్లి , మార్చి 3 ప్రజాక్షేత్రం:**

పెద్దపల్లి జిల్లాలోని మట్టి దందా అక్రమార్కులకు పెద్దపల్లి జిల్లా పెద్ద అడ్డాగా మారింది. పెద్దపల్లి జిల్లాలోని గ్రామ రాఘవపూర్, గౌరెడ్డి పేట, తుర్కల మద్దికుంట, బసంత్ నగర్, సుల్తానాబాద్ మట్టి దందా ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నారు. రాత్రి వేళల్లో లారీల ద్వారా ఆ మట్టిని తరలిస్తుండగా జిల్లాలలో రోడ్డు ప్రమాదాలు ప్రజలకు ఇబ్బందిగా మారాయి. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైన ఇష్టారాజ్యంగా నానా బూతులు తిడుతూ కొట్టిన సందర్భాలు, భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనికి కారణం ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమా..? అధికారుల నిర్లక్ష్యమా..? వెంటనే మట్టి అక్రమార్కుల అగడాలకు అడ్డు వేయవలసిన అవసరం ఉంది. పోలీస్ శాఖ మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు వెంటనే కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమార్కుల పైన చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వ వనరులను, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.





## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను రద్దు చేయాలి

**కరీంనగర్, మార్చి 3 ప్రజాక్షేత్రం :** కరీంనగర్ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతున్న వేళ ఎన్నికలు రద్దు చేయాలని స్వతంత్ర అభ్యర్థులు నిరసన వ్యక్తం శారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు సరిగానే వేశారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అవగాహన లేక చాలామంది చెల్లని ఓట్లు వేశారని తెలిపారు. 10 ఓట్లలో మూడు నుండి నాలుగు ఓట్లు చెల్లని ఓట్లే వస్తున్నాయని, ఇవి కేవలం అవగాహన రాహిత్యం వల్లే జరిగిందని అన్నారు. కేవలం ఓట్ల నమోదు చేసుకోవాలని సూచించడమే తప్ప ఎలా ఓటు వేయాలో ఓటర్లకు అవగాహన లేకపోవడం, కొత్తగా నమోదు కావడం వల్ల వాళ్లకి తెలియక ఇలాంటి పొరపాట్లు జరిగాయని వారు పేర్కొన్నారు. దీనివల్ల నిజమైన ప్రజాస్వామ్య ఎన్నికలు జరగలేదని అందుకే రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగానే



సాగుతుందని ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. అలాకాకుండా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయకూడదని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నిరసన వ్యక్తం చేయకూడదని పోలీసులు సూచించడంతో అభ్యర్థులు వెనుకకు తగ్గారు.

## మిడ్ డే మీల్స్‌పై విద్యాశాఖ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**పెద్దపల్లి , మార్చి 3 ప్రజాక్షేత్రం:** ఆన్‌లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం, బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ.. ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్‌లైన్ నుంచే ఈ బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్‌లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని




ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్‌లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు వేయాలి



### డిపో మేనేజర్‌కి వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల , మార్చి 3 ప్రజాక్షేత్రం :** ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడుపాలని కోరుతూ సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ వినతి పత్రం అందించారు. విద్యార్థులు పరీక్షకు వెళ్లడానికి ఉదయం పూట, ఎగ్జామ్ అయ్యాక విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్ళడానికి వారి కోసం సాయంత్రం సమయంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయవలని కోరారు. అంతేకాకుండా మన జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాల్లో విద్యార్థులు కనపడితే బస్సును అపే విధంగా ప్రతి ఒక్క బస్సు డ్రైవర్‌కి ఆదేశాలివ్వాలని కోరారు. విద్యార్థుల బంగారు భవష్యత్తుకు కృషి చేయాలని, ఎగ్జామ్స్ ఉన్నన్ని రోజులు ప్రత్యేక బస్సులు వేయాలని బీఆర్ఎస్ తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.



జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

**వికారాబాద్ , మార్చి 3 ప్రజాక్షేత్రం:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు.. 133 ఫిర్యాదులు సమర్పించారని అధికారులు తెలిపారు. వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వరద

**జుక్కల్ , మార్చి 3 ప్రజాక్షేత్రం:** కామారెడ్డి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణిలో 52 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు.

# సినిమా తీయడం ఐఏఎస్ అయినంత ఈజీ కాదు!

ఇండియాలోని కష్టమైన పరీక్షల్లో యూపీఎస్‌సీ టాప్‌లో ఉంటుంది. దీనిని క్రాక్ చేయడం కోసం ఔత్సాహికులు ఏళ్ల తరబడి కష్టపడతారు. కానీ సినిమా తీయడంతో పోలిస్తే ఐఏఎస్ కావడం పెద్ద కష్టమే కాదంటున్నాడు డైరెక్ట్ సందీప్ రెడ్డ వంగ. తాను ఇటీవల తీసిన 'యానిమల్' మూవీని ఉద్దేశించి ఓ ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలకు సందీప్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు. ఐఏఎస్‌ది ఏముంది.. కష్టపడ చదివితే అయిపోతారని, కానీ సినిమా తీయడం అంత ఈజీ కాదని అన్నాడు. సినిమా తీయడంతో పోలిస్తే ఐఏఎస్ కావడం చాలా ఈజీ అన్నాడు. సినిమా తీయాలంటే ఏదో కోర్సు చేస్తే సరిపోదని, దానికి టాలెంట్ కావాలి, అది నేర్చుకుంటే వచ్చేది కాదని అన్నారు. కానీ ఐఏఎస్ కావాలంటే కష్టపడి పుస్తకాలు చదివితే సరిపోతుందని చెప్పాడు. సందీప్ వ్యాఖ్యలు ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. 'ఒక మాజీ ఐఏఎస్ అధికారి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్'పై చేసిన వ్యాఖ్యలు నాకింకా గుర్తున్నాయి. ఇలాంటి సినిమాలు అస్సలు తెరకెక్కించకూడదన్నది ఆయన అభిప్రాయం. ఈ సినిమా సమాజాన్ని పదేళ్లు వెనక్కి తీసుకువెళ్లిపోయిందన్నారు. ఆయన వ్యాఖ్యలు నిజంగా నన్నెంతో బాధించాయి. నేను ఏదో నేరం చేశాననిపించింది. ఆయన అనవసరంగా నా సినిమా గురించి తీవ్ర విమర్శలు చేస్తున్నారనిపించింది. కోపం వచ్చింది. ఆ సమయంలో నేను ఒక్కటే అర్థం చేసుకున్నా. ఐఏఎస్ అధికారి కావాలంటే.. ఢిల్లీ వెళ్లి ఏదైనా ఒక సంస్థలో చేరి కష్టపడి చదివితే చాలు. అదే ఫిల్మ్ మేకర్, లేదా రచయిత కావాలంటే ఎలాంటి కోర్సులు, టీచర్లు ఉండరు. నీకు నువ్వుగా అన్నీ నేర్చుకోవాలి. అభిరుచితోనే ముందుకు సాగాలి. ఇదే విషయాన్ని కావాలంటే నేను పేపర్‌పై కూడా రాసి ఇస్తాను'' అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రభాస్‌తో తెరకెక్కిస్తోన్న 'స్పిరిట్' గురించి సందీప్ మాట్లాడారు. ''మా సినిమా 'బాహుబలి'ని దాటాలంటే రూ.2000 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. అది చాలా పెద్ద విషయం. ఇప్పటికైతే నేను మంచి సినిమా చేస్తాను. అది ఎంత కలెక్ట్ చేస్తుందనేది చూడాలి'' అని చెప్పారు.



# ఇండియాలో మాత్రం చచ్చినా బికినీ వేసుకోను..

బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా గురించి పరిచయం అక్కర్లేదు. 'దబాంగ్' మూవీతో ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి చిత్రంతోనే తన నటన అందంతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత కమర్షియల్ దూరంగా ఉంటూ అఖీరా, లుటేరా, ఫోర్స్ 2 లాంటి చిత్రాల్లో పెర్ఫార్మెన్స్ రోల్‌స్‌ను ఎంచుకుంది. కానీ అవి ఆమె కెరీర్ కి అంతగా ప్లేస్ అవ్వలేదు. ఇక సీని జీవితం గురించి పక్కన పెడితే సోనాక్షి సిన్హా, జహీర్ ఇక్బాల్‌ను పెళ్లి చేసుకున్నప్పటి నుంచి బాగా వార్తల్లో నిలుస్తోంది. ఆరేడు సంవత్సరాలు కలిసి ఉండి, డేటింగ్ చేశాక, తన తండ్రికి కూడా చెప్పకుండా జహీర్ ఇక్బాల్ ముస్లిం పెళ్లి చేసుకుంది సోనాక్షి. దీంతో ఆమె గురించి అప్పటి నుంచి సోషల్ మీడియాలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ అమ్మడు నోరుజారి మరోసారి వార్తల్లో నిలిచింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటి స్విమ్ సూట్ వేసుకోవడం గురించి మాట్లాడుతూ.. 'ఇండియాలో నేను బికినీ వేసుకోను. దేశం బయటకు వెళ్ళినప్పడు మాత్రమే బికినీ వేసుకుంటాను.ఎందుకంటే ఇక్కడ ఎవరు ఎక్కడి నుంచి ఫోటో తీస్తారో చెప్పలేం. అందుకే ఇండియా వదిలి వేరే దేశాని వెళ్ళినప్పడు మాత్రమే బికినీ వేసుకుని స్విమ్మింగ్ చేస్తాను' అని తెలిపింది. దీంతో ఈ అమ్మడు మాటలు సోషల్ మీడియాలో ఒక్కసారిగా దుమారం రేపుతున్నాయి. నెటిజన్లు ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు.. 'ఇండియాలో బికినీ వేసుకోకపోతే, బికినీ వేసుకున్న ఫోటోలు ఎందుకు షేర్ చేస్తున్నావు' అని ప్రశ్నిస్తున్నారు.




అకీరా కోసం

# పోటీ పడుతున్న దర్శకులు



పవర్ పవన్ కల్యాణ్ తనయుడు అకీరా నందన్ లాంచింగ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అకీరా అరంగేట్రం కోసం అభిమానులు ఎంతలా ఎదురుచూస్తున్నారో.. అతడిని లాంచ్ చేయడానికి దర్శకులు కూడా అంతే పోట పడుతున్నారని టాలీవుడ్ సర్కిల్స్ నుంచి వినిపిస్తున్న మాట. ఇప్పటికే టాలీవుడ్ టాప్ డైరెక్టర్.. త్రివిక్రమ్ ఈ రేసులో ఉండగా. తాజాగా ఈ పోటీలోకి తమిళ స్టార్ డైరెక్టర్ అశ్వినీ దత్ కూడా ఎంట్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అకీరా కోసం ఈ ఇద్దరు దర్శకులు స్ట్రాంగ్ స్టోరీలను కూడా రెడీ చేశారని సినీ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ ఇద్దరు దర్శకులు రెడీ చేసిన కథలు కూడా డిఫరెంట్ జానర్స్ అని సమాచారం. దీంతో అకీరా అరంగేట్రం ఎలా అవుతందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. దీంతో పాటుగా అకీరా లాంచింగ్‌పై పవన్ కల్యాణ్ కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్, అశ్వినీతో పాటు నయా డైరెక్టర్లు మరికొందరు కూడా అకీరాను లాంచ్ చేయడానికి ఉవ్విళ్లూరుతున్నారట. మరి వీరిలో పవర్ స్టార్ వారసుడిని లాంచ్ చేసే అవకాశం ఎవరికి దక్కుతుందో చూడాలి. అంతేకాకుండా అకీరాను లాంచ్ చేసే హీరో.. ఈ అప్‌కమింగ్ స్టార్ కోసం ఎలాంటి కథను రాస్తాడు? అనేది కూడా ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సినీ సర్కిల్స్ అంతటా కూడా ఇదే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే వీటిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన ఏమీ రాలేదు. అతి త్వరలోనే దీనిపై మెగా ఫ్యామిలీ నుంచి అప్‌డేట్ రావొచ్చని తెలుస్తోంది.



# రాజమౌళికి కొత్త కష్టం ?

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు కాబట్టి ఎస్ ఎస్ ఎం బి 29 అని ప్రస్తావిస్తున్నారు. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మించిన ప్రత్యేకమైన సెట్స్ లో ఈ సినిమా షూటింగ్ ఇప్పటివరకు జరిగింది. అసలు సినిమా సెట్స్ నుంచి ఒక్క ఫోటో కూడా బయటకు లీక్ కాకుండా రాజమౌళి అనేక జాగ్రత్తలు తీసుకున్నాడు. ఇక ప్రస్తుతానికి ఈ ఇండోర్ షూటింగ్ పూర్తయింది సినిమా యూనిట్ అంతా అవుట్డోర్ షూటింగ్ కోసం ఒడిస్సాలోని ఈస్ట్రన్ ఘాట్స్ కు పయనమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడ కొన్ని రోజుల పాటు సినిమా షూటింగ్ జరగబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇండియానా జోన్స్ తరహాలో సాగే ఈ కథలో మహేష్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తోంది. ఇక ఈ సినిమా షూటింగ్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నాడు రాజమౌళి. సినిమా షూటింగ్ సహా సినిమా అప్డేట్స్ కూడా బయటికి వెళ్లకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. దానికి తగ్గట్టు అగ్రిమెంట్స్ కూడా చేయించాడు. అయితే ఇన్ డోర్ కాబట్టి ఇప్పటిదాకా టెన్షన్ లేదు కానీ ఇప్పుడు అవుట్ డోర్ కాబట్టి అది కాస్త ఇబ్బందికర అంశమే. ఇక ఇప్పుడు సినిమా షూటింగ్ అవుట్డోర్ కి షిఫ్ట్ అవుతూ ఉండడంతో ఆ విషయంలో ఎలాంటి కేర్ తీసుకోబోతున్నాడు అనేది చూడాల్సి ఉంది.